RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 25 ఆగస్టు 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 353 | పేజీలు : 8 | వెల : 4/-

*Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda* Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 76740 77551**

# తెలంగాణకు అవమానం

- అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణపై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం
- వ్యక్తిగా రేవంత్‌రెడ్డికి అనుమతి నిరాకరించడం కాదు.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే
- మోదీ గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు.. ప్రధానిగా కాదు
- గుజరాత్ సీఎం అమెరికా,కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు
- తెలంగాణ ముఖ్యమంత్రికి అనుమతి నిరాకరిస్తారా?
- రాష్ట్ర బీజేపీ నేతలు గుజరాత్‌కు,మోదీకి బానిసలుగా ఉంటారా?
- కిషన్ రెడ్డి జన్మలో సీఎం కాగలడా?
- ప్రధానికి తెలియకుండా అనుమతి నిరాకరించడం జరుగుతుందా?
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం



హైదరాబాద్

'తెలంగాణ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం.. వ్యక్తిగా రేవంత్‌రెడ్డికి అనుమతి నిరాకరించడం కాదు.. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం, తిరస్కరణ. దీనికి కారణం గుజరాత్ ఆధిపత్యం. దేశ ప్రధాని మోదీ ఇంకా గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు తప్ప భారత ప్రధాని అన్న విషయ విజ్ఞానంతో వ్యవహరించడం లేదు. ఇది తెలంగాణకు జరిగిన అవమానం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి రేవంత్ సోమవారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'సీఎం హోదాలో అభివృద్ధి కోసం చేసే పర్యటనను అడ్డుకుని తెలంగాణ పట్ల కేంద్రం స్పష్టమైన వివక్ష ప్రదర్శించింది. ఈ అంశాన్ని మా నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ఇతర నాయకులంతా పార్లమెంటులో లేవనెత్తుతారు. ఇది ఆషామాషిగా తీసుకునే విషయం కాదు' అని సీఎం మండిపడ్డారు. 'తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యంతో వెళ్తున్నామని గతంలో నేను, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు విదేశాలకు వెళ్లేటప్పుడు పెట్టిన విధానంలోనే దరఖాస్తు పెట్టాం. రాజకీయ కోణంలో అనుమతిని తిరస్కరిస్తున్నట్టు విదేశాంగ శాఖ జవాబు ఇచ్చింది. రాజకీయ - మిగతా3లో



# జంతర్ మంతర్ ప్రొటెస్ట్

- మహిళా నిరసనకారుల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత: సుప్రీంకోర్టు
- జంతర్ మంతర్ నిరసనలు
- మహిళల ఫిర్యాదులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విచారణ కమిటీకి సీజేఐ ఆదేశం



# భారత వారసత్వాన్ని ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారు?

- రాహుల్‌పై సీఎం యోగి ఫైర్
- రాహుల్ గాంధీపై యోగి ఆదిత్యనాథ్ ఘాటు విమర్శలు
- మనుస్మృతిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన యూపీ సీఎం
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి భారత సంప్రదాయాలను అవమానిస్తున్నారని ఆరోపణ

# కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు

- ట్రంప్ సంచలన నిర్ణయం
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమలు
- కెనడా వల్లే తమకు వాణిజ్య లోటు వస్తోందన్న ట్రంప్
- అమెరికా నిర్ణయంపై ప్రతీకార చర్యలకు కెనడా సిద్ధం



## సాంకేతిక ఆధారిత ప్రొఫెషనల్ సేవలకు

# అంతర్జాతీయ హబ్‌గా హైదరాబాద్

- వృత్తిపరమైన సేవలతో సహా అనేక రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం వేగంగా విస్తరిస్తోంది
- ఇది అపారమైన అవకాశాలను సృష్టిస్తూనే కొత్త సవాళ్లను కూడా ముందుకు తెస్తోంది
- సంస్థ సేవలు వివిధ దేశాల్లోని పలు న్యాయ విభాగాలను కవర్ చేయనున్నాయి
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్

అంతర్జాతీయ న్యాయ నైపుణ్యాన్ని కృత్రిమ మేధ సాంకేతికతతో అనుసంధానం చేస్తూ, వివిధ దేశాలకు సంబంధించిన న్యాయ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'కవేటి ఇంటర్నేషనల్ ఏఐ ఫర్మ్' హైదరాబాద్ కార్యాలయాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ న్యాయ సేవలకు సంబంధించిన వినూత్న సంస్థ హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వృత్తిపరమైన సేవలతో సహా అనేక రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం వేగంగా విస్తరిస్తోందని, ఇది అపారమైన అవకాశాలను సృష్టిస్తూనే కొత్త సవాళ్లను కూడా ముందుకు తెస్తోందన్నారు. అందువల్ల ఏఐ వినియోగంలో బాధ్యత, - మిగతా3లో

## 24 నుంచి 36 గంటల్లో

# సమస్యల పరిష్కారం

- 22ఏ నిషేధిత భూములపై మంత్రి పొంగులేటి
- గత కొన్ని రోజులుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- ఆర్డర్స్ అన్నీ సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాం
- 22ఏ బాధితులకు న్యాయం చేస్తాం
- స్లాట్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తున్నాం
- నిషేధిత భూముల జాబితాలో మావి ఉన్నాయి అంటూ ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా సమస్య సృష్టించాలని చూస్తున్నాయి



హైదరాబాద్

సంచలనంగా మారిన 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై గత కొన్ని రోజులుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములు, నిషేధిత భూములు కాకున్నా ఈ జాబితాలో ఉండి, స్లాట్ బుక్ చేసుకున్న భూముల సమస్యను 24 గంటల నుంచి 36 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. ఆర్డర్స్ అన్నీ సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామని, 22ఏ బాధితులకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. స్లాట్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిషేధిత భూముల జాబితాలో మావి ఉన్నాయి అంటూ ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా సమస్య సృష్టించాలని చూస్తున్నాయని మండిపడ్డారు. కొన్ని నిజాలున్నప్పటికీ, అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ప్రతి సోమవారం జిల్లాలకు చెందిన - మిగతా3లో

## నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే

# కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

- హైదరాబాద్ జలసౌధలో కృష్ణానది యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ
- కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ అధ్యక్షతన సమావేశం
- శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చ




మహాన్ న్యూస్

# ప్రతి వ్యక్తి, ప్రతి ఇంటికి ఒక మొక్క అందించేలా విస్తృతంగా వన మహోత్సవ కార్యక్రమాలు చేపట్టాలి

అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.దవన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 56.46 శాతం మొక్కల పెంపకం పూర్తయిందని ఈ నెల 25న నిర్వహించనున్న ప్రత్యేక వన మహోత్సవ కార్యక్రమం ద్వారా నిర్దేశిత లక్ష్యానికి అదనంగా కనీసం 10 శాతం మేర మొక్కలు నాటేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం అమలు పై సోమవారం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి జిల్లా వారీగా మొక్కలు నాటే లక్ష్యాలు ఇప్పటి వరకు సాధించిన పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 23వ తేదీ నాటికి రంగారెడ్డి జిల్లాలో 78.540 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను 45.287 లక్షల మొక్కలు నాటి 57.66 శాతం సాధన నమోదైనట్లు సమీక్షలో వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా 1606.286 లక్షల మొక్కల లక్ష్యానికి గాను 906.853 లక్షల మొక్కలు నాటి 56.46శాతం సాధన నమోదైంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి, "ఒక్క వ్యక్తికి ఒక మొక్క -- ఒక్క ఇంటికి ఒక మొక్క" అనే విధంగా ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వీఐపీలు, రైతులు, యువత, సామాజిక సంస్థలు, మీడియా ప్రతినిధుల ను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని




ఆదేశించారు. దేవాలయాల్లో ప్రత్యేకంగా మొక్కలు నాటాలి దేవాలయాలకు ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను గుర్తించి, ఆయా చెట్ల మొక్కలను సేకరించి దేవాలయ ప్రాంగణాల్లో నాటాలని మంత్రి సూచించారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయంగా ప్రాధాన్యత కలిగిన వృక్ష జాతులను సంరక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కల పంపిణీ అన్ని నర్సరీల్లో తగినంత మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కలను మాత్రమే పంపిణీ చేసి నాటించాలని అధికారులను ఆదేశించారు. మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, నాటడం, అనంతరం నీటి వసతి కల్పించడం వంటి అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్టులకు ప్రాధాన్యత పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు అర్బన్ ఫారెస్టుల ఏర్పాటును ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి పట్టణాల్లో పచ్చదనాన్ని మరింత పెంచాలని ఆదేశించారు. చెరువుల పరిసరాల్లో తాటి మొక్కల పెంపకం తాటి మొక్కలను చెరువుల పరిసర ప్రాంతాల్లో,




అలాగే గౌడ సమాజానికి చెందిన భూముల్లో నాటేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి ఈ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో మొక్కల పెంపకంతో పాటు భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. నీటి సంరక్షణకు అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ నీటి నిల్వ మరియు భూగర్భ జలాల పెంపునకు అవసరమైన గుంతలు, ఇతర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 25న నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మొక్కల సేకరణ, రవాణా, గుంతల ఏర్పాటు, మొక్కలు నాటడం, నీటి సదుపాయం తదితర ఏర్పాట్లను పూర్తిచేసి కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. కిరణ్మయి, జిల్లా అటవీ అధికారి (ఇఖీా) శివ ఆశిష్ సింగ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, డి. ఈ.ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి సుజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అమరవేణి నర్సాగౌడ్ నియామకం



ఈరోజు హైదరాబాద్ లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన అమరవేణి నర్సాగౌడ్ గారిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అమరవేణి నర్సాగౌడ్ గత 30 సంవత్సరాలుగా విద్యార్థి నేతగా ప్రస్థానం మొదలు పెట్టి మోకుదెబ్బ మాములు సభ్యుడి నుండి జాతీయ అధ్యక్షులు గా ఎదిగి తెలంగాణ సాధన ఉద్యమంలో ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ఉద్యమ నేతగా ఎదిగిన అసంఘటిత కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహించి ప్రజా ఉధ్యమాలలో పనిచేసిన అమరవేణి నర్సాగౌడ్ బీసీ కులాలను ఐక్యం చేస్తున్నందున జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధక్షులుగా నియమించడం జరిగింది అని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ:- నన్ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు జాజులు శ్రీనివాస్ గౌడ్ అన్న గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ రాబోయే అసెబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకు బీసీ కులాలను ఐక్యం చేసి బీసీ లకు రాజ్యాధికారం దక్కేవిధంగా ఐక్య ఉదమాన్ని నిర్మించాడానికి కృషిచేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, మోకుదెబ్బ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్ గార్లు పాల్గొన్నారు.

## కీసర గ్రామం లో పెసరమెల్లి జీవరత్నం గారిని పరామర్శించిన డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు.



కంచికచర్ల మండలం కీసర గ్రామంలో గుండె శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తన వ్యక్తిగత డ్రైవర్ పెసరమెల్లి రమేష్ తండ్రి జీవరత్నం గారిని మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పరామర్శించి, తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## హబ్షీపూర్ లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అర్హత ఉన్నా ప్రతి కుటుంబానికి సంక్షేమలు అందేలా కృషి చేస్తాం: గ్రామ సర్పంచ్



**మహాన్ న్యూస్, దుబ్బాక, ఆగస్టు 24:** దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాలెంల శ్రీలత రామచంద్రారెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శ్రీలత రామచంద్రారెడ్డి సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోల్గం ప్రవీణ్ గౌడ్,గ్రామ పంచాయతీ పాలక వర్గం వార్డు మెంబర్లు,సిబ్బంది,సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి(53)ఫిర్యాదులు

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో



నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--26, ఇతర శాఖలు --27, మొత్తం 53 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

## ఒక డ్రైవర్ ప్రాణం పోయాడానికి,మరో డ్రైవర్ ప్రాణం తీయడం మంచిదేనా



**లిమహాన్, న్యూస్, స్టేట్ ఇంచార్జ్ 24, ఆగస్టు** డిస్టిక్ ఆటో సమస్య తీర్చడానికి మీకు మరో మార్గం కనబడలేదా - ఈ విషయం మీద మాలాంటి వాళ్లతో మాట్లాడాలని కూడా మీకు అనిపించలేదా వెంటనే డిస్ట్రిక్ ఆటో సమస్య మీద ఆటో యూనియన్ సంఘాలు ఏవైతే ఉన్నాయో పునర్ ఆలోచన చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా పరిష్కారం వెతకండి.అంతేకానీ ఒక డ్రైవర్ ప్రాణం కాపాడడానికి,మరో డ్రైవర్ ప్రాణం తీయకండి ఉదా. ఒకటి రెండు సమస్యలు చెప్తా వినండి రంగారెడ్డి సంగారెడ్డి మెదక్ మేడ్చల్ ఇలాంటి జిల్లాల నుండి హైదరాబాదులో ఉన్న అపోలో గాంధీ నిమ్స్ హాస్పటల్ లాంటిది ఎమర్జెన్సీ కేసులు రాత్రనకా పగలనకా తీసుకపోవాల్సి వస్తుంది మరి ఆ పేషెంట్లను తీసుకపోవడానికి సమయానికి బస్సు రాదు అంబులెన్స్ రాదు. ఎమర్జెన్సీగా ఆటోనే వెళ్తది. ఆ ప్రాంతా హాస్పిటల్ కి తీసుకెళ్లి వాళ్ళ ప్రాణాలను కాపాడుతుంది.ఇలాంటివి చెప్పుకుంటూ పోతే చాలా ఎమర్జెన్సీ సర్వీసులు ఆటో ఇస్తున్నది. మరి దీనికి విరుద్ధంగా మీరు తీర్మానం చేసినట్లు మాకు తెలిసింది. ఒక సమస్య పరిష్కారం చేయడానికి మరో సమస్యను సృష్టించొద్దు. ఇద్దరికి న్యాయం జరిగే విధంగా చూడాలి అదే పెద్ద మనుషుల లక్షణం.ఈ విషయం మీద మీరు పునర్ ఆలోచన చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా చూడండని పటాన్చెరు లోని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే దస్తగిరి (చోటు) మాట్లాడుతూ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు, ఎండి ఖాదర్, జార్జ్, రఫీ,రామస్వామి, రమేష్, రాజు, నాయక్, నర్సింలు, సురేష్ తదితరులు ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ సాల్కమ్ రేణుక మల్లేశం యాదవ్



**మహాన్ న్యూస్,దుబ్బాక,ఆగస్టు 24:** దుబ్బాక మండలం పోతారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాల్కమ్ రేణుక మల్లేశం యాదవ్ పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, సులభంగా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం,గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు,అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి పేరుతో తెచ్చిన జీ. ఓ. నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి

పాలిటెక్నిక్ విద్యను శక్తి పాలసీ లో కలప వద్దు




**మహాన్ న్యూస్ తెలుగు దీనపత్రి. తేదీ :24-8-2026** నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. సింగారి వెంకటేష్, పి డి ఎస్ యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు. ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో జీవో నెంబర్ 97 పత్రాలను దగ్ధం చేయడం జరిగింది , తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలిటెక్నిక్ విద్యార్థులకు శాపంగా మారే జీవో నెంబర్ 97ని వెంటనే రద్దు చేయాలని పత్రాలను దగ్ధం చేస్తూ నిరసనకార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను పూర్తిగా విధ్వంసం చేయడానికి పూనుకుంది. దానిలో భాగంగానే స్కిల్ ఇండియా ప్రైవేట్ యూనివర్సిటీ లో పాలిటెక్నిక్ విద్యను శక్తి పాలసీ పేరుతో విలీనం చేస్తూ జీవో నంబర్ 97ను తీసుకువచ్చింది. ఈ జీవో తీసుకురావడం ద్వారా ఒక టెక్నికల్ ఎడ్యుకేషన్ లో ఉన్న విద్యార్థులు ఐటిఐ తో సమానంగా ఒకేషనల్ కోర్సులోకి పాలిటెక్నిక్ విద్య వెళ్లిపోయే ప్రమాదం ఉంది. మరియు పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్ చేయడానికి వారికి అవకాశం లేకుండా పోతుంది. మళ్లీ పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్ చేయాలంటే పాలిటెక్నిక్ చదువుకున్న తర్వాత మళ్లీ ఇంటర్ చదువుకొని ఎంసెట్ రాస్తే తప్ప బీటెక్ సెకండియర్ లో ఈ విద్యార్థులకు చదువుకునే అవకాశం రాదు. అలాగే స్కిల్ ఇండియా యూనివర్సిటీ అనేది ఒక ప్రైవేట్ యూనివర్సిటీ ఆ ప్రైవేట్ యూనివర్సిటీతో జీవో నెంబర్ 97 తీసుకొచ్చి పాలిటెక్నిక్ విద్యను స్కిల్ ఇండియా యూనివర్సిటీలో విలీనం చేస్తే ఆ యొక్క ప్రైవేట్ యూనివర్సిటీలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజుల భారం అధికంగా పడే అవకాశం ఉంది దీంతో పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్య అనేది ఒక అందని ద్రాక్షగా మారే ప్రమాదం ఉంది. మరియు ఇంజనీరింగ్ అయ్యే విద్యార్థులని ఒక లేబర్ విద్యార్థులుగా మార్చే పరిస్థితి ఉన్నందువలన తక్షణమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శక్తి పేరు తోటి పాలిటెక్నిక్ విద్యను స్కేల్ ఇండియా యూనివర్సిటీ లో కలిపే జీవో నెంబర్ 97 ని వెంటనే రద్దు చేయాలని, అలాగే పాలిటెక్నిక్ విద్యను యధావిధిగా కొనసాగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది . లేకపోతే రాష్ట్రవ్యాప్త విద్యార్థి ఉద్యమాలని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నా. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాజ్, శ్రీహరి, రమేష్,వసంత్ శివ ప్రసాద్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు. ప్లవభినందనాలతో సింగారి వెంకటేష్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు నిర్మల్ జిల్లా కమిటి

## ఈరోజు జన్మదినము జరుపుకుంటున్న జగిత్యాల మా పద్మశాలి ముద్దుబిడ్డ భోగ శ్రావణి గారికి శుభాకాంక్షలు తెలుపుతూ మీ తాత కర్నాటి మనోహర్

ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న జగిత్యాల మా పద్మశాలి ముద్దుబిడ్డ భోగ శ్రావణి గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీ తాత కర్నాటి మనోహర్ మహేశ్వరం భోగ శ్రావణి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా రాజకీయ ప్రస్థానం ఆమె వృత్తిరీత్యా గృహిణి ఆమె భర్త డాక్టర్ ప్రవీణ్ కుమార్ వైద్యుడు మున్సిపల్ చైర్పర్సన్ గా 20 20 లో జరిగిన స్థానిక ఎన్నికలలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు తరువాత రాజకీయ పరిణామాల వలన రాజీనామా చేసిన నా మనవరాలు భోగ శ్రావణి గారు స్థానిక టిఆర్ఎస్ శాసనసభ్యుడు తో విభేదాల కారణంగా 20 23 జనవరిలో తన చైర్మన్ పదవికి ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాజీ పడకుండా టిఆర్ఎస్ పార్టీని వదిలి భారతీయ జనతా పార్టీలో చేరిక అనంతరం ఆమె భారతీయ జనతా పార్టీలో చేరి ప్రస్తుతం ఆ పార్టీ తరపున జగిత్యాల రాజకీయాలలో ఒక చురుకైన యువ నాయకురాలుగా కొనసాగుతున్న నా పద్మశాలి ముద్దుబిడ్డ నా నేత బిడ్డ నా చేనేత బిడ్డ నా ముద్దుల మనవరాలు భోగ శ్రావణి గారికి మరొక్కసారి అభినందనలు తెలుపుతూ మీరు జగిత్యాల మునిసిపల్ చైర్పర్సన్ గా పదవులు నిర్వహించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అట్టడుగు వర్గాలకు ఆదివాసీలకు అందరికీ మీ సేవలు అభినందనీయం ముఖ్యంగా జగిత్యాల మరియు కరీంనగర్ తదితర ప్రాంతాలలో మన జాతికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డలు మన జాతికి చెందిన చేనేత ముద్దుబిడ్డలు మన జాతికి చెందిన ప్రతి ఒక్కరికి మీరు సహాయ సహకారాలు అందించి మీ యొక్క జగిత్యాల మున్సిపాలిటీ నుండి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ 24/7 సేవలందించిన యువ నాయకురాలు నా జాతి బిడ్డ నా నేత బిడ్డ నా చేనేత బిడ్డ నా మనవరాలు భోగ శ్రావణి గారు మీరు ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో చాలా చురుకుగా యువ నాయకురాలుగా వ్యవహరిస్తూ కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలందరి ఆశీర్వాదాలు మీకు ఉన్నావని నాకు తెలుసు మరియు నీవు రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజనలో మన తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 నుండి 60 వరకు ఎమ్మెల్యే సీట్లు పెరుగుతున్నందున మీరు ఇప్పటినుండి ఒక ఎమ్మెల్యే కావాలని కోరుకుంటున్న మీ తాత కర్నాటి మనోహర్ మహేశ్వరం ఒక ఎమ్మెల్యేగా ఒక ఎమ్మెల్సీగా ఒక ఎంపీగా ఒక రాజ్యసభ సభ్యురాలుగా మీరు ఎన్నికయి మన శాసనసభలో మరియు కేంద్రంలోని పార్లమెంటు సభలో మీయొక్క గళాన్ని మీ యొక్క కళాని వినిపించాలని మన జాతికి మన బీసీకి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అందరికీ నీ యొక్క సేవలు అవసరమని మీ తాత కోరుకుంటున్నాడు ఈరోజు మీయొక్క జన్మదినము సందర్భంగా మీరు మరిన్ని జన్మదినములు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నీ భర్త నీ పిల్లలతో నీ కొడుకులు నీ కోడళ్ళతో నీ బిడ్డలు అల్లుళ్ళతో సుఖశాంతులతో ఉండాలని బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే



మీ తాత కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## ఈరోజు బినా దాస్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు బీ నా దాస్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 24 ఆగస్టు 1911 రోజున జన్మించినారు మరణము 24 ఆగస్టు 1986 పశ్చిమ బెంగాల్ కు చెందిన భారతీయ విప్లవకారిణి జాతీయవాది జీవిత చరిత్ర భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం దాస్ కోల్కతాలోని మహిళల కోసం సెమీ రెవల్యూషనరీ ఆర్గనైజేషన్ అయిన క్షత్రియ సంఘాలలో సభ్యురాలు 1936 ఫిబ్రవరి 6న కలకత్తా విశ్వవిద్యాలయం స్నాతకున్నత్సవం హాలులో బెంగాల్ గవర్నర్ స్టాండ్లీ జాక్సన్ ను హత్య చేయడానికి ప్రయత్నించింది ఈ రివాల్వర్ను మరో స్వాతంత్ర యోధురాలు కమలాదాస్ గుప్తా సరఫరా చేశారు ఆమె ఐదు సార్లు కాల్పులు జరిపింది కానీ ఏది అతనిని తాకలేదు ఐదు పేజీల నిడివిగల ఆంగ్లంలో రాయబడిన ఆమె ఒప్పుకోలు బ్రిటిష్ వలస పాలన చేత సెన్సార్ చేయబడింది కానీ ఇప్పటికీ విస్తృతంగా ప్రచారంలో ఉంది అందులో ఆమె ఇలా రాసింది ఐపిసి సెక్షన్, 307 కింద హత్యయత్నం కేసులో ఆమెకు 9 ఏళ్ల కఠిన గారాగారే శిక్ష విధిస్తూ ప్రత్యేక ట్రిబ్యునల్ తీర్పు వెలువరించింది జైలు నుండి విడుదలైన తరువాత ఆమె భారత జాతీయ కాంగ్రెస్లో క్రియాశీలకంగా మారింది క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 1945 వరకు జైలు శిక్ష అనుభవించింది స్వాతంత్ర అనంతరం ఆమె ప్రావిన్షియల్ అసెంబ్లీకి ఎన్నికైనప్పటికీ సాయంధాంతిక విభేదాల కారణంగా బీనా దాస్ కాంగ్రెస్ వీడారు 1947లో ఆమె జుగంతర్ సమూహానికి చెందిన భారత స్వాతంత్ర ఉద్యమ కార్యకర్త జతిష్చంద్ర బోముక్కుని వివాహం చేసుకుంది కమ్యూనిస్టు పార్టీలో చేరిపోయినాక విప్లవకారిణిగా బీనా దాస్ సోషలిస్టు కమ్యూని సిద్ధాంతాలకు ఆకర్షితులైనారు దేశ అవసరాలకు అనుగుణంగా మార్క్సిజాన్ని పునః స్థాపించాలని ఆమె విశ్వసించారు ఆమె స్వాతంత్ర సమరయోధురాలు సుహాసిని గంగోలి స్నేహితురాలు మరణం భరత మరణ అనంతరం జీవితం గడిపి అజ్ఞాతంలో మరణించింది 1986 డిసెంబర్ 26న పాక్షికంగా కుళ్ళిపోయిన స్థితిలో ఆమె మృతదేహం రోడ్డు పక్కన లభించింది అటుగా వెళుతున్న గుంపు ద్వారా ఇది కనుగొనబడింది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆమె ఎవరో తెలుసుకోవడానికి వారికి నెలరోజులు పట్టింది ప్రస్తుతం బంధువులం ప్రత్యామ్నాయ నివేదిక ప్రకారం ఆమె ఒక బస్టాండ్ వద్ద అపస్మారక స్థితిలో కనిపించింది పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు అక్కడ ఆమె మరుసటి రోజు మరణించింది 26 డిసెంబర్ 2021 డిడి బంగ్లాలో ప్రసారమైన బీనాజ్ డాక్యుమెంటరీలో ఈ విషయం వెల్లడి అయింది వారసత్వం అవార్డులు ఆమె సోదరీ కళ్యాణి భద్రాచర్య బెంగాల్ స్పీక్స్ 1944లో ప్రచురించబడింది అనే పుస్తకానికి సంపాదకత్వం వహించింది ఆమెకు అంకితం ఇచ్చారు దాస్ తన సామాజిక సేవకు 1960లో పద్మశ్రీ అవార్డులు గెలుచుకున్నారు బ్రిటిష్ ప్రభుత్వం వాటిని నిలిపివేసిన దాదాపు 80 సంవత్సరాలు తర్వాత 2012లో దాస్ ప్రీతీలత వడే దార్లకు కలకత్తా విశ్వవిద్యాలయం మరణ అనంతరం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రధానం చేసింది రెండు ఆత్మకథ రచనలను షిమ్కల్ జుంకర్ పత్రిదాన్ రాశారు ఈరోజు గారి జయంతి సందర్భంగా వారికి

బినా దాస్




1940ల ప్రారంభంలో తీసిన బీనా దాస్ ఛాయాచిత్రం

అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## బాలా సాహెబ్ గంగాధర్ కేర్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు బాలాసాహెబ్ గంగాధర్ కేర్ గారి జయంతి సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బాలాసాహెబ్ గంగాధర్ కేర్ బిజీ కేర్ గాను ప్రఖ్యాతులు మరాఠీ జననము 24 ఆగస్టు 1888 రోజున జననము మరణము, 8 మార్చ్ 1957 రోజున బొంబాయి రాష్ట్ర ఇప్పటి గుజరాత్ మహారాష్ట్ర రాష్ట్రాలతో కలిసి ఉండేవి మొట్టమొదటి ముఖ్యమంత్రి ప్రీమియర్ గా అప్పట్లో ప్రత్యాతం 1954లో భారత ప్రభుత్వం నుంచి ఆయన పద్మ విభూషణ్ పురస్కారం పొందాడు జి బి కేర్ న్యాయవాది సామాజిక కార్యకర్త రాజకీయ నాయకుడు ఆయన మర్యాదకరమైన ప్రవర్తనను మంచి లక్షణాలను గుర్తిస్తూ ప్రజలు ఖేర్ ను సర్జన్ గా పిలిచేవారు కేర్ పండితుడు ప్రసిద్ధ భక్త తొలినాళ్ళ జీవితం బాల సాహెబ్ గంగాధర్ కేర్ 24 ఆగస్టు 18 88 రోజున కరహాది బ్రాహ్మణ కుటుంబంలో రత్నగిరిలో జన్మించినాడు జమకండి. రాష్ట్రంలో కుందుల్లో తన చిన్నతనం గడిపారు ఆ తరువాత గోపాలకృష్ణ గోకలే సూచనతో పూణేలో న్యూ ఇంగ్లీష్ స్కూల్ చదువుకోవడానికి మారారు తర్వాత 1908లో విల్సన్ కళాశాలలో ఉన్నత శ్రేణిలో బిఏ డిగ్రీ పొందాడు సంస్కృతంలో మొదటి స్థానం పొందినందుకు భావ దాజీ లా దు బహుమతి పొందాడు జీబీ కేర్ మణిలాల్ నానావతిలో కలిసి మనిలాల్ కేర్ అండ్ కంపెనీ అని న్యాయ సంస్థను స్థాపించాడు 1918 జూన్, 7 నుంచి ప్రాక్టీసు ప్రారంభించాడు ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ సర్ ఫ్రాంక్ సీఈవో భీమన్ ఈ సమస్త ప్రారంభోత్సవానికి వచ్చేయడం అప్పట్లో ప్రాధాన్యత సంచరించుకుంది ఈ సమస్త పేరు తర్వాత మనిలాల్ కేర్ అంబాలాల్ అండ్ కంపెనీది అని పేరు మార్చారు రాజకీయ రంగంలో 1922లో స్వరాజ్ పార్టీ బొంబాయి బ్రాంచ్ కి కార్యదర్శిగా నియమితుడు అయ్యాడు ఆయన రాజకీయ రంగంలోకి ప్రవేశించారు ఉప్పు సత్యాగ్రహం సమయంలో ఆయన అరెస్టు అయ్యి ఎనిమిది నెలల కఠిన కారాగార శిక్ష జరిమానా జరిగింది 1932లో మళ్లీ అరెస్టు అయ్యి మరో రెండు సంవత్సరాలు పాటు కఠిన శిక్షతో పాటు జరిమానా పొందాడు 1937లో బొంబాయి ప్రివెన్సీస్కు ఆయన తొలి ప్రధానిగా ఎన్నికయ్యారు 1939లో అక్టోబర్ వరకు పదవిలో కొనసాగినాడు 1940లో అరెస్టు అయ్యి ఖైదీ అయ్యారు క్విట్ ఇండియా ఉద్యమంలో ఆయనను అరెస్టు చేశారు తిరిగి 1942 ఆగస్టులో ఖైదీ అయ్యాను ఆయన 1944 జూలై 14 లో జైలు నుంచి విడుదల చేశారు ఆయన తిరిగి 1946 మార్చి 30వ తేదీన




బొంబాయి ప్రివెన్సీస్కు ప్రధానమంత్రి అయ్యారు పూనా విశ్వవిద్యాలయం ఇప్పుడు పూణే విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆయన కృషి చేశారు కేర్ భవన్ గా విశ్వవిద్యాలయంలో స్థాపకుడైన కేర్ను గౌరవిస్తూ ఓ భవనానికి పేరు పెట్టుకున్నారు పదవిలో 1952 ఏప్రిల్ 21 వరకు ఉన్నారు 1957 మార్చి 8న పూణేలో ఆయన మరణించినాడు ఈ రోజు బీజీకేర్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో వైకుంఠ దామం స్మశాన వాటిక లో మొక్కలు



నాగిరెడ్డిపల్లి గ్రామంలో స్మశాన వాటికలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి గ్రామ స్మశాన వాటిక బాగుంటే అందరికీ బాగుంటుందనీ గ్రామానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు అనవసరమైన పిచ్చి మొక్కలు వాటిని తొలగించడం విశాలమైన స్థలంలో మొక్కలు నాటడం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## రాజ్ గురు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్





ఈరోజు హరి శివరాం రాజ్ గురు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు మరియు ఘన నివాళు లర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 24 ఆగస్టు 1908 రోజున జన్మించినాడు మరణము 23 మార్చ్ 1931 రోజున మరణించినాడు భారత స్వాతంత్ర సమరయోధుడు ఉద్యమకారుడు ఇతను భగత్ సింగ్ సుగ్దేవుల సహచరునిగా గుర్తింపు పొందాడు 1928లో లాలా లజ్జపతిరాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగ తీర్చుకోవడానికి ఫిరోజ్పూర్లో బ్రిటిష్ పోలీస్ అధికారి జిపి సాండర్సు హతమార్చినందుకుగాను 23 మార్చ్ 1931 రోజున శుక్దేవులతో పాటు ఉరి తీశారు సుఖదేవ్ జన్మస్థలము 24 ఆగస్టు 1908 రాజ్ గురు నగర్ పూణే భారతదేశం మరణము 23 మార్చ్ 1931 వయస్సు కేవలం 22 సంవత్సరముల యువకుడు లాహోర్ పంజాబ్ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం పాకిస్థాన్లోని పంజాబ్లో మరణము జాతీయత భారతీయుడు వృత్తి భారత స్వాతంత్ర సమరయోధుడు ఆర్గనైజేషన్ హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అండ్ అసోసియేషన్ ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం బాల్యం జీవితం రాజ్ గురు మరాఠీ బ్రాహ్మణ కుటుంబంలో 24 ఆగస్టు 1908లో కేదు వద్ద పార్వతీదేవి హరి నారాయణ రాజ్ గురు దంపతులకు జన్మించినాడు కేతు పూనా ప్రస్తుతం పూణే సమీపంలోని భీమా నది ఒడ్డున ఉన్నది అతనికి ఆరేళ్ల వయసులో అతని తండ్రి మరణించినాడు కుటుంబ బాధ్యత అతని అన్నయ్య దీన్కర్ మీద పడింది అతను కేదు వద్ద ప్రాథమిక విధులు పూర్తిచేసి తరువాత పూణేలోని న్యూ ఇంగ్లీష్ హైస్కూల్లో చదువుకున్నాడు విప్లవాత్మక కార్యక్రమాలు అతను హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ సభ్యుడు అతను బ్రిటిష్ పాలన నుండి భారతదేశం ఈ విధంగానైనా విముక్తి పొందాలని కోరుకున్నాడు రాజ్ గురు భగత్ సింగ్ సుక్దేవులు సహ సహోద్యోగులు అయ్యారు 1928లో లాహోర్ బ్రిటిష్ పోలీసు అధికారి జిపి సాండర్స్ హత్యలు పాల్గొన్నారు సైమన్ కమిషన్ ను నిరసిస్తూ కవాతు చేస్తున్న ఉద్యమకారులపై చర్యకు దెబ్బతిన్న లాల రజపతిరాయ్ పక్షం రోజులలో మరణించినందుకు ప్రతీకారం తీర్చుకోవడానికి వారు ఈ హత్యలో పాల్గొన్నారు సైమన్ కమిషన్ ను నిరసిస్తూ కవాతు చేస్తున్న ఉద్యమకారులపై పోలీసుల చర్యకు దెబ్బతిన్న లాలా రజపతిరాయ్ పక్షం రోజుల్లో మరణించినందుకు ప్రతీకారం తీర్చుకోవడానికి అతని వారు ఈ హత్యలో పాల్గొన్నారు రాయి మరణం పోలీసుల చర్యల వల్ల సంభవించిందని భావన వారికి ఉంది అయినప్పటికీ అతను తరువాత ఒక సమావేశంలో ప్రసంగించాడు ముగ్గురు పురుషులు 21 మంది ఇతర సహా కుట్ర దారులను 1930లో ప్రత్యేకంగా నిబంధనలు ప్రకారం విచారించారు ఈ ముగ్గురు అభియోగాల కు పాల్పడ్డారు ఉరిశిక్షలు 24 మార్చ్ రోజున ఉరి తీయడానికి సిద్ధం చేయబడిన ఆ ముగ్గురు స్వాతంత్ర సమరయోధులను 1931 మార్చి 23న ఉరి తీశారు పంజాబ్లోని ఫిరోజ్పూర్ జిల్లాలోని సట్లెజ్ నది ఒడ్డున ఉన్న హుస్సేని వాళ్ళ వద్ద దహనం చేశారు వారసత్వం జ్ఞాపకాలు జాతీయ అమరవీరుల స్మరక చిహ్నం భారతదేశంలోని పంజాబ్లోని ఫిరోజ్పూర్ జిల్లాలోని హుస్సేనివాల వద్ద నేషనల్ మెమోరియల్ ఉంది లాహోర్ జైలులో ఉరిశిక్ష తర్వాత శివరాం రాజ్ గురు భగత్ సింగ్ సుక్దేవ్ దా పర్ మృతదేహాలను రహస్యంగా ఇక్కడికి తీసుకువచ్చారు వాటిని అధికారులు ఇక్కడ అనాలోచితంగా దహనం చేశారు ప్రతి సంవత్సరం మార్చి 23న అమరవీరుల దినోత్సవం నాడు ముగ్గురు విప్లవకారులను జ్ఞాపకం చేసుకుంటారు స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పిస్తారు అతని గౌరవార్థం అతని జన్మ స్థలమైన ఖేద్ రాజ్ గురు నగర్ గా పేరు మార్చబడింది రాజ్ గురు నగర్ మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని ఖేద్ తహసిల్ లోని రెవెన్యూ పట్టణం రాజు గురువాడ రాజ్ గురు వాడ రాజ్ గురు జన్మించిన పూర్వీకుల ఇల్లు , 2,788, చదరపు మీటరు విస్తీర్ణంలో ఉన్నది ఇది పూనే నాసిక్ రోడ్డు లోని భీమా నది ఒడ్డున ఉన్నది దీనిని శివరాం రాజ్ గురు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థ హుతాత్మ రాజగురు స్వారక సమితి హెచ్ ఆర్ ఎస్ ఎస్ 2004 నుండి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇక్కడ జాతీయ జెండాను ఎగురవేసింది కళాశాల షాహిద్ రాజ్ గురు కాలేజ్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ ఫర్ ఉమెన్ ఢిల్లీలోని వసుంధర ఎంక్లేవ్ లో ఉంది ఇది ఢిల్లీ విశ్వవిద్యాలయం పరిధిలోని ఒక కళాశాల ఈరోజు రాజ్ గురు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి సదా మీ సేవలో కర్నాటి

మహాన్ న్యూస్

# అరుణ్ జైట్లీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

